




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 21 | కర్నూలు | గురువారం 13 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## 3 రోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

### టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి : ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు



అమరావతి,ఫిబ్రవరి12((శ్రీచక్ర) : రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముం దుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

### మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(శ్రీచక్ర) ): ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు.



మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు.

## పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

### కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన



కొచ్చి,నవంబర్12(((శ్రీచక్ర) ): తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాద్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కల్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కల్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కల్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

## అసత్యాల ప్రచారంలో ఆరితేరిన వైకాపా

### కావాలనే పథకాలపై దుష్ప్రచారం
### వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి

అమరావతి,ఫిబ్రవరి12((శ్రీచక్ర) ): కూటమి ప్రభుత్వంపై కుట్రతో కొందరు అన్ని కార్యక్రమాల పై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావాలనే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణం పై లబ్దిదారులకు అన్యాయం చేసినట్టు ప్రతిపక్ష పార్టీకి చెందిన పత్రికలో అన్ని వక్రీకరణలు చేస్తున్నారని అన్నారు. రిజాయిండర్ ఇచ్చినా.. దాన్ని కూడా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఘోరంగా హత్యకు గురైన వ్యక్తిని గుండె పోటుతో చనిపోయారని నమ్మించే ఓ పార్టీ పత్రిక నుంచి ఇంత కంటే ఎక్కువ ఊహించలేమని అన్నారు. వైసీపీ నిర్వాకం కారణంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన 1.0 కింద లబ్దిదారుల విషయంలో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ఎంపిక చేసిన 3.18 లక్షల మంది లబ్దిదారుల జాబితాను మార్చేసి వైసీపీ లబ్దిదారుల సంఖ్యను సగానికి తగ్గించేసిందని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. అప్పుడు మిగిలిపోయిన వారికే కేంద్ర ప్రభుత్వం 2024 ఏప్రిల్ తర్వాత ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు.




పేదవాళ్ళ ఇళ్ల నిర్మాణంకి సంబధించిన రూ.3,598 నిధులు కూడా గత ప్రభుత్వం మళ్లించింది.. పీఎంఎవై 1.0ను కేంద్రం 2027 వరకూ పొడిగించిందని మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ప్రస్తుతం లబ్దిదారుల సర్వే జరుగుతోంది.. ఇప్పటి వరకూ 11,600 మంది లబ్దిదారులను గుర్తించామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం 50 వేల ఇళ్లను మంజూరు చేసింది.. ఇంకో 4.5 లక్షల ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వ కృషి చేస్తోందని వెల్లడించారు.

## ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల క్యూ

### లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
### పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి,ఫిబ్రవరి12((శ్రీచక్ర) )ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు.
నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు.

## మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..అందరి లెక్కలు తేలుస్తా



అమరావతి,ఫిబ్రవరి12(విచక్షణ ప్రతినిధి ) ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని

**చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే**
**సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు**
**రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత**
**గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు**

జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలుచేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధిచేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్దాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితిఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్పఏంజరగడంలేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సా ర్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినా వదిలిపెట్టం.

# సంపాదకీయం

## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు!

ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కలుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్ధరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

# వంశీ గాయబ్....



విజయవాడ, ఫిబ్రవరి 12, కృష్ణ జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ.. నోటి దూకుడుతో అత్యంత వివాదాస్పదమైన నేతగా పాపులార్టీ సొంతం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే. టీడీపీ నుంచి పొలిటికల్ ఎంట్రి ఇచ్చి విజయవాడ ఎంపీగా పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు. తర్వాత గన్నవరం టీడీపీ ఎమ్మెల్యేగా వరుసగా రెండు సార్లు విజయం సాధించారు. 2019లో రెండో సారి గెలిచాక టీడీపీ అధికారంలోకి రాకపోవడంతో? తన దారి తాను చూసుకుని వైసీపీ పంచకు చేరారు. మళ్లీ వైసీపీనే అధికారంలోకి వస్తుందన్న ధీమాతో టీడీపీ ముఖ్య నేతలపై ఇష్టానుసారం నోరు పారేసుకుంటూ చెలరేగిపోయారు.గత ఎన్నికల ఓట్ల కౌంటింగ్ రోజు పోలింగ్ సరళిని గమనించి కౌంటింగ్ కేంద్రం నుంచి మధ్యలోనే మాయమయ్యారు. అటు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ కూడా ఘోర పరాజయం పాలవ్వడంతో నియోజకవర్గానికి దూరంగా, కేడర్ కే అందుబాటులోకి లేకుండా పోయారు. ఎంతలా అంటే ఆయన ఎక్కడున్నారా? అని అధికార పార్టీ నేతలు ఆరా తీసినా కూడా ఆచూకీ దొరకలేదంట. మధ్యలో ఒకసారి తాడేపల్లిలో జిల్లా వైసీపీ సమీక్షా సమావేశానికి హాజరైన ఆ మాజీ ఎమ్మెల్యే.. మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నానిలతో కలిసి మీడియా ముందుకు వచ్చినప్పటికీ.. మాట్లాడకుండానే గాయబ్ అయిపోయారు.వల్లభనేని వంశీ కోసం 7 నెలలుగా ఇటు సొంత పార్టీ నేతలు, అటు అధికార పార్టీ నేతలు ఎంత అచూకీ తీసినా ఎక్కడ ఉన్నారో కూడా కనిపెట్టలేకపోయారు. టీడీపీ ముఖ్య నేతలతో పాటు, చంద్రబాబు ఫ్యామిలీపై ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకున్న వల్లభనేని వంశీపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే విజయవాడలోని ఆయన ఇంటిపై దాడికి కూడా ప్రయత్నించడంతో పోలీసులు ఎంటరై పరిస్థితి చక్కదిద్దాల్సి వచ్చింది. గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి కేసులో ఏ 71 గా వంశీని ఎలాగైనా అరెస్టు చేయాలని పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేసినా ఆయన దొరకలేదు. ఆ కేసులో వంశీ మినహా అందరిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే వంశీ మాత్రం ఎక్కడ ఉన్నారో అటు పోలీసులకు ఇటు టీడీపీ నేతలకు అంతు చిక్కలేదు.ఆ క్రమంలో వంశీ రాష్ట్రాన్ని దాటి విదేశాలకు వెళ్లారని ప్రచారం జరిగితే మరి కొంత మంది మాత్రం పక్క రాష్ట్రాల్లో తలదాచుకున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అటు చూస్తే 2019 ఎన్నికల్లో వంశీపై వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకట్రావు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఘన విజయం సొంతం చేసుకున్నారు. ఇటు వంశీ కనిపించకుండా పోవడంతో గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అనాథలా తయారైంది. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలకు సంబంధించి వంశీ అనుచరులు అరెస్ట్ అవుతున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది.ఆ ఎఫెక్ట్‌తో సొంత పార్టీ శ్రేణుల నుంచి వస్తున్న విమర్శలకు ఇప్పుడు తెర వెనక ఉండే సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తున్నారంట వంశీ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గన్నవరం నియోజకవర్గంలో పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. వరుస అరెస్టులతో వైసీపీ శ్రేణులు బెంబేలెత్తిపోతున్నాయి. వంశీ కూడా అరెస్ట్ భయంతోనే పలాయనం చిత్తగించారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు ఆ ప్రచారానికి సైలెంట్ గా చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్న వంశీ.. గన్నవరం నియోజకవర్గం వైసీపీలో జరుగుతున్న, మారుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని ఆయన అనచరులు అంటున్నారు.ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గంలో వైసిపి ముఖ్య నేతలే టార్గెట్‌గా గత 7 నెలల వ్యవధిలో నమోదైన కేసులు, అరెస్టులు, దాడులు లాంటి అంశాల విషయంలో వంశీ పార్టీ వారికి నేనున్నాను అనే భరోసాను ఇస్తున్నారట. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో 89మంది నిందితులను చేర్చగా .. తాను కూడా ఒక నిందితుడైన వంశీ మిగిలిన వారికి ఏ రకమైన సహాయసహకారాలు అందించలేదని వైసీపీ వర్గాలు ఆగ్రహంతో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత కేసులు మొత్తం తిరగదోడుతుండటంతో గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, నేతలపై నమోదైన కేసులను మాజీ ఎమ్మెల్యే సీరియస్‌గా తీసుకున్నారంట.అందులో భాగంగా కేసులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారంట. జిల్లా స్థాయిలో స్పెషల్ కోర్టులో బెయిల్ వ్యవహారాలు చూడటానికి ఒక టీమ్‌ని.. అవసరమైతే సుప్రీంకోర్టు, హై కోర్టు మెట్లు ఎక్కడానికి ఒక టీమ్‌ని ప్రత్యేకంగా నియమించి కేసుల బాధ్యతను భుజానికెత్తుకున్నారంట. అనేక కేసుల్లో ఇటీవల వంశీ ప్రధాన అనుచరులతో పాటు కీలక నేతల అందరి పైన కేసు నమోదు అయ్యాయి. పలువుర్ని అరెస్టు చేశారు. దాంతో వారికి భరోసా కల్పించడానికి.. వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించడంతో పాటు.. న్యాయపరమైన వ్యవహారాలను తెర వెనుక ఉండి సూపర్‌వైజ్ చేస్తున్నారంటనోరు జారి వంశీ చేసిన విమర్శలు అప్పట్లో పెద్ద కలకలమే రేపాయి. వంశీ ప్రోద్బలంతో గన్నవరం నియోజకవర్గంలో జరిగిన దాడులకు ప్రస్తుతం వైసీపీ శ్రేణులు మూల్యం చెల్లించుకుంటున్నాయి. వంశీ సైతం కేసులు చట్రంలో ఇరుక్కున్నారు. దాంతో ఆయన నియోజక వర్గానికి ముఖం చాటేస్తున్నారు. అయితే దీర్ఘ కాలం కేడర్‌కు అందుబాటులో లేకుండా పోతే.. రాజకీయంగా అసలుకే ఎసరు వస్తుందనుకున్నారో ఏమో? వంశీ తిరిగి యాక్టివ్ అవ్వడానికి గ్రౌండ్ ప్రిపేర్చేసుకుంటున్నారంట. తనతో పాటు వైసీపీ వారిపై పెట్టిన కేసులకు సంబంధించి న్యాయ నిపుణులతో చర్చిస్తూ వాటి నుంచి బయట పడే పనిలో ఉన్నారంటున్నారు.వైసీపీ వారికి ఆర్థికంగా అండగా నిలబడుతూ.. కేసుల చిక్కులు తొలగిపోగానే నియోజకవర్గానికి వచ్చి అందర్నీ కలుస్తానని తన వారితో చెప్పిస్తున్నారంట. తాను ఎక్కడున్నాననేది ఇప్పుడు అప్రస్తుతమని, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల నుంచి అందరూ బయట పడ్డాక పార్టీ యాక్టివిటీస్ మొదలుపెడతామని సూచిస్తున్నారంట. కేసులు దాడులు, అరెస్టులపై ఆందోళన చెంద వద్దని, తన కేసుకు సంబంధించి ఒక క్లారిటీ వచ్చాక నియోజకవర్గంలోనే త్వరలో సమావేశాన్ని నిర్వహించి నేతలందరినీ కలుస్తానని రాయబారాలు పంపుతున్నారంట. తన రాజకీయ భవిష్యత్తు కోసం వంశీ పడుతున్న పాట్లు ప్రస్తుతం గన్నవరం సెగ్మెంట్లో హాట్ టాపిక్‌గా మారాయి. వంశీ ప్రయత్నాలు ఫలించి తమ వారు బెయిలుపై బయటకు వస్తే చాలని నిందితుల ఫ్యామిలీలు ఎదురు చూస్తున్నాయి. చూడాలి మరి వంశీ అన్నీ చక్క పెట్టుకుని ఎప్పుడు వస్తారో?

## తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

### జీవీఎంసీ అధికారులను ఉద్దేశించి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆగ్రహం

గాజువాక : దివంగత ఎం.వి.వి.ఎస్.మూర్తి సుమారు మూడు దశాబ్దాల క్రితం అందుబాటులోకి తీసుకువచ్చిన తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. తెలుగు జాతి కీర్తి పతాకం నందమూరి తారక రామారావు మీద అభిమానంతో పేరుతో ఎం.వి.వి.ఎస్.మూర్తి అప్పట్లో , ఈ కళ్యాణ మండపం నిర్మించారన్నారు. ఇదే విషయమై ఆయన బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతం తుంగ్లాంలో 1995వ సంవత్సరంలో అప్పటి విశాఖ ఎం.పీ ఎం.వి.వి.ఎస్.మూర్తి మూర్తి ఎంపీ నిధులతో తారకరామా కళ్యాణ మండపాన్ని స్థానిక ప్రజల అవసరాల కోసం నిర్మించారని తెలియజేశారు. అయితే కాలక్రమంలో మండపం మరమ్మతులకు గురి కావడంతో జీవీఎంసీ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి 12వ తేదీన టెండర్లను కూడా పిలిచి.. జీవీఎంసీ గుర్తింపు పొందిన ఎస్.ఎన్.ఎంటర్ప్రైజెస్ కు నిర్మాణ పనులను అప్పగించిందన్నారు. ఈ క్రమంలోనే నేల సామర్థ్యాన్ని తెలియజేసే సాయిల్ టెస్ట్ పరీక్షలు కూడా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించి పునాదులు తవ్విన దశలో కళ్యాణ మండపం నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. కళ్యాణ మండపం నిర్మించే ప్రాంతంలో చెరువు ఉందని కారణం చెబుతూ జీవీఎంసీ అధికారులే నిర్మాణాన్ని నిలిపివేయించారన్నారు. ఈ ప్రాంతంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ (సి.ఈ) గా బాధ్యతలు స్వీకరించిన పి.శివ ప్రసాద్ రాజు వచ్చిన తర్వాతే నిర్మాణ పనులను నిలిచిపోయాయని రామ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే స్థానికులు ఆందోళన చెందుతున్నారని రామ్ పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు కూడా గతంలో కళ్యాణమండపం నిర్మాణ పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, ఈ సందర్భంగా రామ్ తెలిపారు. భవన నిర్మాణానికి అన్ని రకాల అనుమతులను ఇచ్చిన జీవీఎంసీ ఇప్పుడు పనులకు అడ్డు చెప్పడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు అన్నింటిలోకి గాజువాక నియోజకవర్గం లోనే ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. గాజువాక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక లోనే ఉన్న తుంగ్లం గ్రామంలో అభివృద్ధి పనులకు.. అధికారులు అడ్డు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పరిస్థితి ఇక్కడే ఇలా ఉంటే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతంలో అభివృద్ధి పనులు ఏ విధంగా కొనసాగుతాయని రామ్ సందేహం వ్యక్తం చేశారు. తక్షణమే జీవీఎంసీ అధికారులు కళ్యాణ మండపం పనులు ప్రారంభమయ్యే విధంగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళతామన్నారు.మరోవైపు విశాఖ ప్రస్తుత ఎంపీగా వ్యవహరిస్తున్న భరత్.. తన తాత ఎంవీవీఎస్ మూర్తి ఎన్టీఆర్ మీద అభిమానంతో నిర్మించిన కళ్యాణ మండపం తిరిగి ప్రజలకు అందుబాటులోకి రావడంలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాకి శ్రీదేవి, ఎక్స్ కౌన్సిలర్, కొల్లి అప్పల రెడ్డి, అధ్యక్షులు గ్రామ అభివృద్ధి సంఘం , కోన తాతారావు, సలాది అచ్చిబాబు, నావన సింహాచలం, పెట్లి అర్జున్, బలంకి అప్పారావు, డాక్టర్ శ్రీనివాస్, మజ్జి రాజు, ఎం.ఎల్.పి.రాజు, అధిక సంఖ్యలో మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ తప్పనిసరి విశిష్ట సంఖ్య యూనిక్ కోడ్( యూసి )ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

పత్తికొండ,పత్తికొండ మండలంలోని రైతు సేవ కేంద్రం పత్తికొండ 2, మరియు రైతు సేవ కేంద్రం పత్తికొండ 3 జిల్లా వ్యవసాయ అధికారిని ఖ ఒవరలక్ష్మి సందర్శించడం జరిగినది రైతులకి గుర్తింపు సంఖ్య అయినటువంటి ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతున్న ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి కర్నూల్ వారు మాట్లాడుతూ ప్రతి రైతుకి విశిష్ట సంఖ్య అయినా ఫార్మర్ యూనిక్ ఐడి తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా రైతు సేవ సిబ్బందికి ఆదేశించడం అయినది ఇందులో రైతులతో మాట్లాడుతూ పట్టా పొలం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతు ఫార్మర్ యూనిక్ నెంబర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు అలాగే మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైనది ఈనెల 25వ అనగా25/02/2025 తేదీన ఆఖరి తేదీ కావున ప్రతి ఒక్క రైతుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసి చేయని వారికి కూడా తెలియజేసి వారికి కూడా రిజిస్ట్రేషన్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం అయినది ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ సహాయ సంచాలకులు ఏ మోహన విజయ్ కుమార్ సార్ ఏ వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ మరియు శ్రీ నాథులు అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బంది సావిత్రి రాధాబాయి రైతులు పాల్గొనడం జరిగినది పత్తికొండ మండలం లోని అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో ప్రతి రైతు పట్టా పొలం ఉన్నవాళ్లు గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవలెను ఆధార్ తో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనికోడ్ యు సి ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందిప్రభుత్వం భూ యజమానులకు మాత్రమే ముందుగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఎందుకనగా తొలత పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్లు జారీ చేస్తారు ఆ తర్వాత మిగిలిన భూ యజమానులకు జారీ చేయనున్నారు దీనివలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరి ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు కావాలని తెలియజేస్తున్నాము ప్రతి రైతుకు జారీ చేసే యూనిట్ ఐడీకి ఆయా రైతుల సీజన్లో పొందే సబ్సిడీలు రుణాలు పంట బీమా వంటి పథకాలు అనుసంధానం చేస్తారు ఇలా తయారైన ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి ల్యాండ్ ఏపీ ఐ ఆధార్ బెస్ట్ అతంటికేషన్ మరియు పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ ప్లాట్ ఫామ్ కు అనుసంధానం చేస్తారు

## డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చదారాలు, దుర్గంధపు నీరు..

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు...

దుంబ్రిగుడ,మండల కేంద్రం దుంబ్రిగూడ పై వీధిలో డ్రైనేజీల్లో చెత్త చెదారం తో పాటు మురుగునీరు చేరుకోవడంతో పలు దుర్వాసనలు వెదజల్లుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చలికాలం పోయి వేసవికాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల మురుగునీరు అక్కడ నిల్వ ఉండిపోవడం వల్ల దోమలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దీంతో మలేరియా డయేరియా టైఫాయిడ్ వంటి రోగుల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రతినిత్యం డ్రైనేజీల్లో పూడుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఎటువంటి మలేరియా డైయూరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


## మిర్తిపాడు లో డేంజర్ జోన్ గుర్తులు

కాకినాడ,తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడులో అధికారులు, వైద్య బృందం అప్రమత్తమయ్యారు. రెడ్ జోన్ గా ప్రకటించడంతో కోళ్ల ఫారం వద్ద ఫ్లెక్సీల పెట్టి నిషేధిత ప్రాంతంగా డేంజర్ గుర్తులను పెట్టారు. మిర్తిపాడు గ్రామంలో ప్రజలను అలెర్ట్ చేస్తూ పోలీసులు, వైద్యులు మైకుల ద్వారా ప్రకటనలు చేసారు. సీతానగరం మండలంలో ఉన్న 15 కోళ్ల ఫారాలలో మెడికల్ బృందాలతో పర్యవేక్షణ జరుగుతోంది. గ్రామంలోని ఇంటింటికి మెడికల్ బృందం సర్వే నిర్వహిస్తూ, శానిటేషన్ పనులు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇప్పటికే పలు కోళ్ల ఫారాలలో ఉన్న కోళ్లను సైతం తరలించేసినట్లు కొంతమంది కోళ్ల ఫారం యజమానులు చెబుతున్నారు..మిర్తిపాడు గ్రామంలో ఇప్పటికే 144 సెక్షన్ కూడా అమలులో ఉండడంతో గ్రామంలో పోలీసులు పికెట్ నిర్వహిస్తున్నారు.

## అమలాపురంనుంచి కుంభమేళకు ఆర్టీసీ బస్సులు

అమలాపురం ,అమలాపురం నుండి కుంభమేళ కు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు బయలుదేరాయి. ఆర్టీసీ డిపో మేనేజర్ తో పాటు రవాణాశాఖ అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ఆరు బస్సుల్లో భక్తులు కుంభమేళాకు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ ,విజయవాడ తో పాటు పలు ప్రాంతాల నుండి అమలాపురం వచ్చి కుంభమేళాకు భక్తులు వెళ్లారు. ఎనిమిది రోజులపాటు కుంభమేళ యాత్ర జరగనున్నది. బస్సులో ప్రయాణించే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించామని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి అన్నారు. బస్సులో ప్రయాణించే వారికి బ్రేక్ ఫాస్ట్ తో పాటు భోజన సదుపాయాలు కూడా కల్పించారు. భువనేశ్వర్, కోణార్క్, పూరి, త్రివేణి సంగమం, ప్రయాగ, కాశి తో పాటు పలు ఆలయాలు సందర్శన కల్పించారు. రాష్ట్ర మొత్తం మీద 60 బస్సులు బుక్ అయితే ఒక కోనసీమలోనే 20 బస్సులు అత్యధికంగా బుక్ అయ్యాయని వెల్లడించారు. ఆర్టీసీ ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైవర్ తో పాటు టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంచారు

# గ్రామాలకు ప్రగతి కళ!



కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో రూ.2.30 లక్షల విలువ గల గోకులం షెడ్డును 90 శాతం రాయితీతో నిర్మించుకున్న పాడి రైతు ూ.మహబూబ్ బాషా




**దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడిమొక్కల పెంపకం చేపట్టిన చిన్న సన్న కారు రైతు చాకలి సుంకన్న.**

**కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలు**




ఓర్వకల్లు మండల కేంద్రంలో బోయ మద్దిలేటి ఇంటి నుండి మసీదు వరకు రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు

కర్నూలు,ఫిబ్రవరి12 (శ్రీచక్ర): పల్లె సీమల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్... 'పల్లె పండుగ' పేరుతో రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివృద్ధికి ఒక కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024 ఆగస్టు 23 న కర్నూలు జిల్లాలోని484 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి పల్లె సీమలలోగోకులాలు,ఉద్యానపండ్ల తోటలపెంపకం,ఫారం పాండ్లు, సిసి రోడ్ల నిర్మాణాలపనులు చేపట్టాలనినిర్ణయించడంజరిగింది.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధిహామీ పథకం ద్వారా కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు,ఫారంపాండ్లు,ఉద్యానపండ్ల తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శరవేగంగా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారు.ఈ మేరకు గ్రామాలలో సుస్థిర ఆస్తుల కల్పన నిమిత్తం విస్తృతంగాపనుల అమలుకు జిల్లా యంత్రాం గాన్ని వేగవంతంచేశారు.డ్వామామరియు పంచాయతీరాజ్ శాఖలను సమన్వయ పరిచి గ్రామీణ ప్రాంతంలో రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలును ముమ్మరం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గోకులాలు, ఫారం పాండ్లు, పండ్ల తోటల పెంపకం, సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రభుత్వం చేపట్టడంతో రైతులు, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

**పాడి రైతుల కోసం గోకులాలు :** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనార్థం గోకులం నిర్మాణాలను చేపట్టింది.. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు తమ స్థలం అనుకూలతను బట్టి గోకులం నిర్మాణానికి రెండు పశువులు ఉన్నవారికి యూనిట్ ధర రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు కలిగిన వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు కలిగిన వారికి రూ.2.30 లక్షలు ఉపాధి మెటీరియల్ నిధులు మంజూరు చేశారు. ఇందులో కేవలం రైతులు 10 శాతం భరించగా, మిగిలిన 90 శాతం ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. అదేవిధంగా 20 గొర్రెలు/మేకలకు షెడ్లు వేసుకునే వారికి యూనిట్ ధర రూ.1.30 లక్షలు, 50 గొర్రెలు/మేకలు కలిగిన వారికి రూ.2.30లక్షలు, అలాగే కోళ్ల ఫారాలకు 100 కోళ్లు పెట్టుకున్న వారికి షెడ్డు నిర్మాణానికి ఒక యూనిట్ కు రూ.87 వేలు, 200 కోళ్లు ఉన్నవారికి రూ.1.32 లక్షలు మంజూరు చేశారు. మేకలు, గొర్రెలు,కోళ్ల పెంపకందారులకు70శాతం రాయితీతో ఉపాధి నిధులను మంజూరు చేశారు. జిల్లాలో మొత్తంగా 1020 షెడ్ల నిర్మాణానికి రూ.21.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.. ఇప్పటికే 605 షెడ్లు నిర్మాణం పూర్తికాగా... మిగిలినవి తుది దశలో ఉన్నవి.

**ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం :** అలాగే జిల్లాలో రూ.4.5 కోట్ల అంచనాతో 1252 ఫారం పాండ్లు మంజూరు కాగా... 274 పనులు చేపట్టి ఇప్పటికే 53 పనులను పూర్తి చేశారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. సన్న చిన్న కారు రైతుల సుస్థిర అభివృద్ధి కోసం రూ.37.36 కోట్ల అంచనాతో 4152 ఎకరాలలో 100శాతంరాయితీతోమామిడి,సపోటా, చీని, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది.





పల్లె పండుగ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉపాధి హామీ నిధులతో రూ.67.58 కోట్లతో గ్రామాలలో సిమెంట్ రహదారులు, బీటి రహదారులు, డబ్ల్యూబిఎం రహదారులు, ప్రహరీ గోడల నిర్మాణం తదితర పనులకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 830 పనులలో... 790 పనులు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి.

**ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి :** జిల్లాలో గ్రామాభివృద్ధికి తోడ్పడే పనులను ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేయడం జరుగుతోంది..గోకులం నిర్మాణాలు, ఫారం పాండ్స్, ఉద్యాన తోటల పెంపకం,సీసీ రోడ్లు తదితర పనులను చేపట్టడం జరుగుతోంది..ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనుల కల్పన ద్వారా ఇప్పటి వరకు వేతనాల రూపంలో రూ.211 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.73 కోట్లు ఖర్చు చేయడంజరిగింది.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో రోడ్ల నిర్మాణంతో పాటు రైతుల నికర ఆదాయ మార్గాల పెంపుదల దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**మినీ గోకులం పాడి రైతులకు వరం:** మహబూబ్ బాషా, తడకనపల్లి గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు మా సొంత స్థలంలో 6 పశువులకు మినీ గోకులం నిర్మించుకున్నా..యూనిట్ విలువ 2,30,000 కాగా, ఉపాధి హామీ పథకం కింద 90% సబ్సిడీతో 2,07,000 రూపాయలు మంజూరు చేశారు..23,000 రూపాయలు రైతు వాటా కింద జమచేసి మినీ గోకులం నిర్మాణం పూర్తి చేశాను..ఇంతకుముందు నా వద్ద ఉన్న గేదెలు మరియు ఆవులన్నీ కూడా చెట్టు కింద ఖాళీ స్థలంలో కట్టివేసేవాడిని అవి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవి..వాటి ఆరోగ్యం పాడైపోతూ ఉండేది. అంతేకాకుండా పాల దిగుబడి కూడా తక్కువగా ఉండేది. ఇప్పుడు మినీ గోకులం నిర్మాణం పూర్తయిన తర్వాత పశువులు పరిశుభ్రమైన మరియు ప్రశాంతమైన వాతావరణంలో ఉండడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాల దిగుబడి కూడా సుమారుగా ఒక్కొక్క పశువు కి రెండు లీటర్ల చొప్పున పెరిగినాయి, అలాగే పశువులు పాము కాటుకి గురికాకుండా మరియు క్రిమి కీటకాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నాయి. మినీ గోకులంలో నీటి తొట్లు ఏర్పాటు చేసినందువల్ల అవి పుష్కలంగా నీరు తాగుతూ ఆహారం బాగా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే మినీ గోకులంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం వల్ల దోమలు మరియు ఈగల బెడద తప్పి పశువుల ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే పశువులు పోసిన మూత్రము, పశువులను కడిగిన నీరు అంతా కూడా గోకులం షెడ్ లోని కాలువల ద్వారా వెంటనే బయటికి పోవడం వల్ల షెడ్ లో తేమ లేకుండా పొడిగా ఉండి శుభ్రంగా ఉంటున్నాయి దాని వలన పొదుగు వాపు వ్యాధి రావడం కూడా తగ్గింది.నా పశువులకు ఇంత మేలు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మరియు ఉపాధి హామీ పథకం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**చాకలి సుంకన్న, రైతు, పొట్లపాడు గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా :** మాకు ఉన్న మూడు ఎకరాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి పండ్ల మొక్కలు నాటడానికి గుంతలు తీయించారు, అనంతరం ప్రభుత్వం వారే మొక్కలను, మొక్కలకు అవసరమైన ఎరువులను, సరఫరా చేశారు, మా పొలమును దున్నుకోవటానికి ఎకరా కు 1000 రూపాయల చొప్పున నగదును కూడా ఇచ్చారు.. చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు చాకలి సుంకన్న.×కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో సిసి రోడ్లుగ్రామాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని రహదారులను నిర్మించి గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు..మా గ్రామంలో బోయ మద్దిలేటి ఇంటి నుండి మసీదు వరకు సిసి రోడ్ ను నిర్మించారు..రోడ్ వేయడం వలన చాలా సౌకర్యంగా ఉందని ఓర్వకల్లు మండల కేంద్రానికి చెందిన రఘురాముడు, సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

## శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





మంత్రాలయం,ఫిబ్రవరి 12, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం సాయంత్రం వచ్చారు. వీరికి మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ స్వామిస్వామి పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీరాఘవేంద్రస్వామిమూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరి వెంట ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు , మంత్రాలయం సిఐ రామానుజులు , ఎస్ఐ శివాంజులు , ఎస్బి ఎస్ఐ వేణుగోపాల్ రాజ్ , కానిస్టేబుల్ రంగస్వామి , ఎస్బి కానిస్టేబుల్ రఘు తదితరులు ఉన్నారు.

## జంబులా పరమేశ్వరికి బోనాలు

నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 12- నంద్యాల స్థానిక బైటిపేట శ్రీ జంబులా పరమేశ్వరి దేవి దేవస్థానం (జంబులమ్మ) నందు జరిగిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనాలు పండుగ జరగడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల నలుమూలల నుంచి ప్రజల భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారని తెలిపారు . ఇంత ఆహ్లాదకరంగా బోనాల పండుగ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నంద్యాల ప్రజలను అమ్మవారు ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , అశోక్ , కాంట్రాక్టర్ రవి , కామిని మల్లికార్జున , కొమ్ము హరి , కిరణ్ , కాజా తదితరులు పాల్గొన్నారు.



## 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, ఆర్టీసీ కళాశాలలో డ్రైవర్లకు అవగాహన సదస్సు






కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాప్ ట్రైనింగ్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 27వ రోజు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కే రవీంద్ర కుమార్, ఎన్ నాగరాజా నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టిసి కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ కర్నూల్ డిపిటిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో 1 మేనేజర్ సుధామణి, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాప్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్, ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్, లు హాజరయ్యారు. ఆర్టీవో ఎల్ భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాలో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు సూచనలు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలను నడిపి గమ్యం చేరాలని ఆయన డ్రైవర్లను కోరారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు ముఖ్యంగా డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ఎంతో ప్రమాదకరమనీ అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ పిలిపించి హాస్పిటల్కు తరలించాలన్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆస్పత్రి లేదా ట్రామా కేర్ సెంటర్ లకు తరలించి తగిన చికిత్సను అందించలనారు, ఈ సందర్భంగా కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు కర్నూలు జిల్లాలో ఉన్న ఆర్టీసీ జోనల్ ట్రైనింగ్ కళాశాల లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, కర్నూల్ ఆర్టీవో, ట్రాఫిక్ సిఐ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అధికారులు అందరూ పాల్గొని ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రత మీద ఉత్తేజం కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు వాడకం దారులందరూ ఎలాంటి చర్యలు తీసుకోవాలి దేనికి నియంత్రణ యంత్రాంగం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతుందో ఇవన్నీ కూడా ఆర్టీవో వివరించడం జరిగింది, ట్రాఫిక్ సిఐ ప్రమాదాలు జరిగినప్పుడు ఏ రకమైన చర్యలు తీసుకోవడం ద్వారా గాయపడిన ప్రాణాలు ఎలా నిలుపుకోవాలని దానిపైన చాలా వివర్నాత్మక సందేశం ఇచ్చారు. ఆర్టీసీ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాము అవన్నీ కూడా మేము ఆర్టీసీ అధికారులము వివరించడం జరిగింది, గతంలో మేం కూడా రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించే వాళ్ళం పక్షోత్సవాలు నిర్వహించే వాళ్ళం ఇప్పుడు ఒక నెలపాటు మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నాం ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మా డ్రైవర్ల అందరికి కూడా ఈ రోడ్డు సేఫ్టీ డ్రైవింగ్ అలవెన్స్ అనేది ఇవ్వడం జరుగుతుంది, ఒక సంవత్సరం పాటు ఎలాంటి ప్రమాదం చేయకుండా విధి నిర్వహణ లో రెండు, సంవత్సరం మూడో సంవత్సరం ప్రమాదరహిత రికార్డు నిర్వహిస్తే ఆ విధంగా వారికి అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్య పరీక్షలు అన్ని నిర్వహిస్తున్నాం 45 సంవత్సరాల లోపు ఉన్న డ్రైవర్లకు మూడు సంవత్సరాలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు 45 సంవత్సరాలు దాటిన వారికి ప్రతి సంవత్సరం ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఇలాంటి పెండెన్సీ లేకుండా ఈ మాసోత్సవాల సందర్భంగా చూసుకుంటామని అన్నారు. ఈరోజు ఆర్టీసీ బస్సు స్టీరింగ్ పట్టుకున్న ప్రతి వ్యక్తి ఆరోగ్య భద్రత పరీక్షలు చేయబడి ఆరోగ్యవంతుడే ఉన్న డ్రైవరే ఆర్టీసీ స్టీరింగ్ మీద ఉన్నాడని ఆయన తెలిపారు. కాబట్టి ప్రజలందరూ కూడా ఆర్టీసీ డ్రైవర్ల చేతిలో సురక్షితమైన ప్రయాణం చేసుకోవచ్చని అన్నారు. మా వంతు కర్తవ్యం మా సిబ్బందిలో ఆరోగ్యకరమైన వాళ్లు రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తదానం చేస్తున్నారు. ఆ విధంగా ఇప్పటికే రెండు రోజులుగా రక్తదాన శిబిరాల్లో కార్పొరేషన్ పరంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు వేల యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ఈరోజు రేపు కూడా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నాము, దాదాపుగా మేము 48 వేల సిబ్బంది ఉంటే కనీసం 5,000 యూనిట్లకు పైగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ విధంగా 5000 మంది ప్రాణాలను కాపాడిన వాళ్ళమవుతామన్నారు. బస్సులకు సంబంధించి ప్రమాదానికి కారణమయ్యే అంశాలకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి, నిర్వహణ చేస్తున్నాము. ఈ మాసోత్సవాల సందర్భంగా ఆ కార్యక్రమాలన్నింటినీ నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో 2 మేనేజర్ సర్దార్ హుస్సేన్, ఆర్టీసీ జోనల్ స్టాప్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాప్ ట్రైనింగ్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుళు విజయ భాస్కర్, చలపతి, హోంగార్డులు, డ్రైవర్లు, ఆర్టీసీ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 13 ఫిబ్రవరి 2025

## జిల్లాలో వెట్టి చాకిరిని నిర్మూలించవలసిన బాధ్యత అందరపైన ఉంది.

**-, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించేందుకు కృషి చేయాలి: జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి**




భీమవరం ఫిబ్రవరి 12 (శ్రీ చక్ర ). బుధవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వెట్టిచాకిరి నిర్మూలనపై గోడపత్రికను జిల్లా కలెక్టరు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇష్టమైన చోటుకి వెళ్ళే హక్కుని హరించడం, ఇష్టమైన పని చేసే స్వేచ్ఛను హరించడం, తదితర పనులు చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అనేక సందర్భాల్లో వెట్టిచాకిరి కార్మికులను అదుపులో ఉంచే క్రమంలో ఆ కార్మికులను భయపెట్టడానికి, బలవంతంగా పనిచేయించడం కోసం భావోద్వేగ మరియు శారీరక హింసను యజమానులు ప్రయోగిస్తుంటారని అటువంటి వారిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. నిర్బంధ పని ఎవరన్నా చేయిస్తూ ఉంటే చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. సమాజంలో వెట్టిచాకిరిని నిర్మూలించడం ద్వారా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డా. ఆకన లక్ష్మి, డిఆర్డిఏ పిడి యం. యస్. యస్. వేణుగోపాల్, డియల్డివో వై. దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె. సి. హెచ్. అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి. అరుణశ్రీ, గృహా నిర్మాణ శాఖ పిడివై. హరిహరినాథ్, ఐసిడియస్ అధికారి బి. సుజాత రాణి, ఇన్చార్జిజిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డా. బి. భానూనాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి. రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ ని సత్కరించిన మంత్రి తండ్రి సత్యం




రామచంద్రపురం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) మోడ్రన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం చేతుల మీదుగా సత్కరించారు. ఈ మేరకుమంగళవారం ప్రకటించిన జెఈఈ ఎంట్రన్స్ పరీక్షల్లో మోడరన్ జి. ఆర్. సి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి రామచంద్రపురం పట్టణంలో అగ్రగామిగా నిలవడంతో పాటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దేగల శ్రీ అంజి 97.22, బల్ల జస్వంత్ 93.07, డి. నీరజ 88.88, పి. భారతి 88.31, జి. వి. సాయిదుర్గా 86.36, జి. భవాని 86.26, పి. కె. ఎస్. ఉదయ్ 85.75 ఎ. వివేక్ సత్య సాయి 82.11 పర్సెంటైల్ సాధించారని తెలిపారు వీరితో 70 పర్సంటైల్ పైన మరో నలుగురు విద్యార్థులు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి రావు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం జరిగిన అభినందన సభలో విజేతలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో అత్యున్నత జాతీయస్థాయి ర్యాంకులు సాధిస్తున్న మోడరన్ విద్యార్థులు నియోజకవర్గ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి ఘనత సాధించిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి. రావు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా లయన్ జి. వి. రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థుల సమాహారమైన తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ఇటువంటి అత్యుత్తమ స్థాయి పర్సంటైల్ సాధించడం ఆనందదాయకం అన్నారు. ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ 90 పర్సంటైల్ దాటి ఇద్దరు, 85 పర్సంటైల్ దాటి ఎనిమిది మంది, మొత్తం మీద 70 పర్సంటైల్ దాటి 14మంది సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ నుంచి ప్రారంభం కాబోయే జెఈఈ రెండో సెషన్ కి ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న సంస్థగా తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు తమ సంస్థను అభివర్ణించడం తమకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.

## బధిరుల రాష్ట్రస్థాయి టీ20 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పులపర్తి.












భీమవరం ఫిబ్రవరి 12( శ్రీచక్ర ) బదిరులు కూడా సమాజంలోని అందరితో సమానమని, వారికి సముచిత స్థానం ఉందని, నిరాశ చెందినావసరం లేదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం భీమవరం డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా మైదానంలో పశ్చిమ గోదావరి జిల్లా స్పోర్ట్స్ పెడరేషన్ ఆఫ్ డెఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ రాష్ట్రస్థాయి బధిరుల (మూగ చెముడు) టీ20 క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. బధిరులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, క్రీడల్లో రాణిస్తే ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని, మానసిక ఆందోళన చెందకూడదని అన్నారు. ఇటువంటి పోటీలను భీమవరంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రంగసాయి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు మురళీ కృష్ణంరాజు, సీహెచ్ తాతారావు మాట్లాడుతూ 9 జిల్లాల నుంచి 50 మంది బధిర క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని, జోన్ -1,2,3 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు) విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, గురువారం ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు కూనపరాజు రామకృష్ణంరాజు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, పొత్తూరి బాపిరాజు, కంతేటి వెంకటరాజు, అసోసియేషన్ సభ్యులు టీ రాము, ఎండి రఫి, కే రాజు, సిహెచ్ రామచంద్రరావు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల అర్జీలపై ఆరా తీసిన సబ్ కలెక్టర్



కోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవలన వచ్చిన రైతుల అర్జీలపై గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులను నిర్వహించడం అందరకి తెలిసిందే. అయితే బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి రావడం జరిగింది. రెవిన్యూ అధికారులు తో సమావేశం ఏర్పాటు చేసి రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు ఎన్నెన్ని వచ్చాయి అనే కోణంలో విఆర్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని అర్జీలకు ఎన్ని పరిస్కారం చేశారు, ఎన్ని చేయాలనేది వాటి వివరాలును విఆర్ఓ లను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఇకమీదట ఆయా అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చేయాలనీ పలు సూచనలు, సలహాలు ను ఇవ్వడం జరిగింది. గూడూరు సబ్ కలెక్టర్ తో పాటు కోట తహసీల్దార్ కటారి. జయ జయ రావు, డిప్యూటీ తాహాసిల్దార్ అజంతుల్లా ఖాన్, ఆర్ ఐ మధులత, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన "రైతు రిజిస్ట్రీ" ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**







వీరవాసరం ఫిబ్రవరి 12 శ్రీచక్ర. బుధవారం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో రైతు సేవ కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. జవ్వాది విష్ణుమూర్తి, జవ్వాది నాగవేణి, అను ఇద్దరు రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు నెంబరును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింప చేసేందుకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్టరిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూమి కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెలుతో కూడిన విశిష్ట సంఖ్యను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ నెంబరు, పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్తే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. దీని ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే పంటల భీమా, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీ, పంట నష్టపరిహారం, తదితర పథకాలను రైతులు సులువుగా పొందవచ్చు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలు కొరకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ విధానమును రైతులు సద్వినియోగ చేసుకోని లబ్ధి పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం ఈ-పంట నమోదు చేసిన వాటిలో కొన్ని సర్వే నెంబర్లను క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గ్రామంలో త్వరితగతిన రీ సర్వే పూర్తి చేయండి అధికారులును ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిమత్స్య పూరి గ్రామంలో రీ సర్వే సమస్యలు ఎక్కువగా ఉండటం గుర్తించడం జరిగిందన్నారు. త్వరితగతిన రీసర్వే పూర్తి చేయాలని అన్నారు. రీ సర్వేలో విధి విధానాలను, సూచనలు, సలహాలను సూచించారు. ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రెండు వారాలలో గ్రామంలో రీ సర్వే సమస్యలను పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులును జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్, తాహసిల్దార్ రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బిన్నీ బాబు, గ్రామ సర్పంచ్ కె . శాంతి ప్రియ, రెవిన్యూ వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం....!

**హసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు**





రామచంద్రపురం, ఫిబ్రవరి 12 (శ్రీచక్ర)పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు జీవించగలరని హసన్ బాధ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సూచన మేరకు గ్రామంలో శానిటేషన్ పనులలో భాగంగా డ్రెయినేజీలలో పేరుకుపోయిన చెత్త, మట్టి పూడికలను తొలగించి , వెంటనే శానిటేషన్ పనులు నిర్వహించారు. అయితే ఈ పనులను ఆయన దగ్గరుండి శానిటేషన్ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలో ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈసందర్భంగా గ్రామస్థులకు సర్పంచ్ సతీష్ రావు సూచించారు.

## హోటల్స్ పై సివిల్ సప్లయి తనిఖీలు

**6ఎ కింద కేసు నమోదులు..16 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్**







భీమవరం ఫిబ్రవరి12, శ్రీ చక్ర భీమవరం పట్టణంలోని పలు హోటల్స్ పై సివిల్ సప్లయి అధికారులు తనిఖీలు చేపట్టారు. మూడు హోటల్స్ లో 16 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు గుర్తించి 6ఎ కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. సివిల్ సప్లయి ఆర్ ఐ సురేష్, అధికారులు పట్టణంలోని 3 హోటల్స్ లో తనిఖీలు చేపట్టారు. దుర్గా భవాని టిఫిన్ సెంటర్ లో 8 డొమెస్టిక్ సిలిండర్లు, పెద అమిరంలోని భీమహాస్ హోటల్లో 5 డొమెస్టిక్ సిలిండర్లు, వియ్యాల వారి విందు హోటల్లో 3 డొమెస్టిక్ సిలిండర్ లను గుర్తించి సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశామని సురేష్ తెలిపారు.

## బిజెపి పట్టణ నూతన కమిటీ ఏర్పాటు

**పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్**




రామచంద్రపురం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) రామచంద్రాపురం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో కేశవ రాఘవేంద్రరావు స్వగృహంలో బిజెపి పట్టణ సమావేశం నిర్వహించి నూతన పట్టణ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 16 మంది సభ్యులుతో కూడిన ఈ కామిటిని బుధవారం ప్రకటించారు. ఈకార్యక్రమానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు (బాబి మాస్టర్)అధ్యక్షత వహించారు. నూతన కమిటీ సభ్యులు వీరే. అధ్యక్షులు గా దునే శ్రీనివాసు ,ఉపాధ్యక్షులు గా కులపాకల వెంకటరమణ ,ఖండవల్లి సత్యనారాయణ, చొల్లంగి రాంబాబు ,వడ్డాది నాగార్జున ,కొనపాల గణేష్ ,అనుపోజు సుబ్రహ్మణ్యం లు,ప్రధాన కార్యదర్శులు గా మాధవభట్ల కృష్ణమూర్తి ,కొప్పిశెట్టి శ్రీను , కార్యదర్శులుగా అంకం ధనరాజు ,ఫిలుకనా లక్ష్మి భార్గవి, కొనపాల రేవతి ,అనంతలక్ష్మి ,రాజ్యలక్ష్మి ,కె. ఆదిత్య లు,కోశాధికారిగా గుండుబోగుల ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. ఈకార్యక్రమంలో రామచంద్రాపురం అసెంబ్లీ కో కన్వీనర్ సలాది శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కొట్టువాడ హరిబాబు,యండ్ర బుల్లబ్బులు, సలాది సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల స్థితిగతులపై సమీక్షా సమావేశం

**హాజరైన ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 దారా.మస్తానయ్య**







కోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : పాఠశాలలోని మౌలిక వసతులను సక్రమంగా ఉంచుకోవాలని కోట ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 దారా. మస్తానయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాలు నందు మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 దారా. మస్తానయ్యలు మాట్లాడుతూ పాఠశాల స్థితిగతులు మార్చుట గురించి వివరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు, తాగునీరు, పరిసరాలు సక్రమంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు ఇవ్వాలని మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని తెలియజేస్తూ పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా ఉండేవిధంగా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 దారా. మస్తానయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ సదస్సుల అర్జీలపై ఆరా తీసిన సబ్ కలెక్టర్



కోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవలన వచ్చిన రైతుల అర్జీలపై గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ సందర్బంగా బుధవారం కోట మండలంలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులను నిర్వహించడం అందరకి తెలిసిందే. అయితే బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి రావడం జరిగింది. రెవిన్యూ అధికారులు తో సమావేశం ఏర్పాటు చేసి రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు ఎన్నెన్ని వచ్చాయి అనే కోణంలో విఆర్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని అర్జీలకు ఎన్ని పరిస్కారం చేశారు, ఎన్ని చేయాలనేది వాటి వివరాలును విఆర్ఓ లను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఇకమీదట ఆయా అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చేయాలనీ పలు సూచనలు, సలహాలు ను ఇవ్వడం జరిగింది. గూడూరు సబ్ కలెక్టర్ తో పాటు కోట తహసీల్దార్ కటారి.జయ జయ రావు, డిప్యూటీ తాహాసిల్దార్ అజంతుల్లా ఖాన్, ఆర్ ఐ మధులత, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో వై.వేణు**




కోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లతో స్థానిక ఎంపీడీవో ఏకొల్లు.వేణు బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతూ పంచాయతీల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉపాధి హామీ పనులు నిర్వహించాలని, అంతే విధంగా పంచాయతీల్లో కూలీలకు పనులను కల్పించాలని ఎంపీడీవో వేణు తెలిపారు. అంతేకాకుండా మండల పరిధిలో ఎన్ని పంచాయితీల్లో పనులు జరుగుతున్నాయి, ఏ ఏ పంచాయతీలో పనులు జరగడం లేదు అనే విషయాలను స్థానిక ఏపీవో పూర్ణిమ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

## సాగరమాల బాధితులకు న్యాయం చేస్తాం

**బాధితులకు హామీ ఇచ్చిన కోట తాహాసిల్దార్ కే.జే జే రావు**




కోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : కోట మండలం నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు సాగరమాల రోడ్డు కోసం కేటాయించిన భూముల రైతులు నష్టపరిహారం అందించాలని కోట తాహాసిల్దార్ ను కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం కొత్తపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు సాగరమల రోడ్డు పనులు జరుగుతుండగా కాసేపు ఆయా పనులను అడ్డుకున్నారు. దీనితో సమాచారం తెలుసుకున్న కోట తాహాసిల్దార్ కే.జే జే రావు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం సాగరమాల రోడ్డు నిర్మాణంలో బాధితులు ఎలాంటి ఆటంకాలు చేపట్టకుండా ఉండాలని రైతులకు తెలిపారు. బాధితులకు క్రమంగా పరిశీలించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట ఎస్సై పవన్ కుమార్, ఆర్ ఐ మధులత, సర్వేయర్ గోపిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.

## ఇనుముల శంకరయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన నాయకులు

మంథని, మంథని మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తండ్రి అటవీ శాఖ విశ్రాంత ఉద్యోగి ఇనుముల శంకరయ్య బుధవారం అకాల మృతి చెందారు. శంకరయ్య మృతి పట్ల పలువురు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంథని పట్టణంలోని భగత్ నగర్ లో గల వారి నివాసానికి పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు వెళ్లి అయిన భౌతిక కాయానికి నివాళులర్పించారు. మంథని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా, మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్రు సురేష్ రెడ్డి, వికే రవి, నక్క నాగేంద్ర, కొట్టే రమేష్, జిల్లా ఆర్టిఏ మెంబర్ మంతెన సురేష్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్, సిఐటియు నాయకుడు బూడిద గణేష్ లు ఇనుముల సతీష్ ఇంటికి వెళ్లి వారి తండ్రి శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించి ఇనుముల సతీష్ ను ఓదార్చారు. 35 సంవత్సరాల పాటు అటవీ శాఖ లో ఉద్యోగిగా పని చేసి పదవి విరమణ పొందిన తర్వాత అందరికీ తలలో నాలికలాగా మెదిగిన శంకరయ్య అకాల మృతి అందరికి తీరనిలోటు అన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి, ఏజెన్సీల రద్దు చేయాలి

**మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలి**

**కూటమి ప్రభుత్వం మీద ఎన్నో ఆశలతో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్**




తిరుపతి జిల్లాకోట ఫిబ్రవరి 12 (శ్రీచక్ర) : కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా, జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు వాకాడు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, గురుకుల పాఠశాల మరియు పలు ప్రభుత్వ రంగ సంస్థలను జిల్లా ప్రధాన కార్యదర్శి వనబాక హేమంత్ సందర్శించి అక్కడ ఉన్నటువంటి అధికారులకు అసోసియేషన్ క్యాలెండర్ అందజేసి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం జరిగేలా వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని వారిని కోరడం జరిగింది, తరువాత కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను స్వీకరించడం జరిగింది, తర్వాత ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఏజెన్సీ రద్దు చేసి ఏజెన్సీలో ఉన్న వారిని కూడా ఆప్కాసులో కలుపుతారని, ఆప్కాసులో ఉన్న వారికి మినిమం టైమ్స్ కి అమలు చేస్తారని ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో , గతవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆప్కాసు ఎత్తేయాలని, ఏజెన్సీల ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని మంత్రి మండలి తీసుకున్నట్టు వస్తున్న వార్తల వలన రాష్ట్రంలో ఉన్నటువంటి ఆప్కాసు సిబ్బంది మరియు ఏజెన్సీలో ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనలో ఉన్నారని, ఒకవేళ ప్రభుత్వం ఆప్కాసును ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంటే, అంతకంటే మెరుగైన వ్యవస్థను తీసుకువచ్చి, ఉద్యోగ భద్రత కల్పించి, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఆప్కాసు మరియు ఏజెన్సీ లో ఉన్నటువంటి సిబ్బందిని ఆయా ప్రభుత్వ సంస్థలకే అప్పగించాలని అలాంటి ప్రభుత్వ నిర్ణయం తమ యూనియన్ స్వాగతిస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవా, ఇంద్ర ప్రసన్న, కస్తూరయ్య, రాజకుమారి, దావీదు, సుబ్బయ్య, నాగరాజు ఉన్నారు

## తెలంగాణలో శ్రీ యాధవేంద్ర తీర్థుల ఆరాధన








మంత్రాలయం, ఫిబ్రవరి 12(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్రం ముడుమల క్షేత్రంలో వెలసిన శ్రీ యాధవేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, తులసి అర్చన తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం బృందావనాన్నికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం రథోత్సవంలో స్వామి ప్రతిమకు విశేష పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులకు ముద్ర ధారణ చేసి ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## కాలి సిరలతో కాకుండా మోచేతి దగ్గర ఉన్న ధమనులతో గుండె బైపాస్ సర్జరీ




కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర): కర్నూలు సర్వజన వైద్యశాల గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగంలో మొట్టమొదటి సారిగా ధమనులతో బైపాస్ సర్జరీ విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిపుణులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం ఆపరేషన్ నిర్వహించారు. అత్యంత ఖరీదైన ఈ ఆపరేషన్ కర్నూలు ఆసుపత్రిలో ఓ వ్యక్తికి ఎన్టీఆర్ వైద్య సేవలో ఉచితంగా చేయడం జరిగింది.. సాధారణంగా రక్తనాళాలు బైపాస్ చేయవలసి వచ్చినప్పుడు ఒక ఇంటర్నల్ ముమ్మరి ఆర్టరీ అనబడే ధమనిని మరియు రెండు కాలి లోని సిరలను వాడుతారు. కానీ 50 సంవత్సరముల వయసు కంటే తక్కువ వయస్సున్నవారు బైపాస్ సర్జరీకి వస్తే అన్ని రక్తనాళాలు ధమనులతో బైపాస్ చేస్తే ఎక్కువ రోజులు మన్నిక అవుతాయి అని రీసెర్చ్ చెబుతోంది. అన్ని రక్తనాళాలను ధమనులతో బైపాస్ చేయాలి అని అంటే అందుకు ధమనులలో రక్తం సరఫరా కూడా బాగా ఉండాలి.. అంతేకాకుండా ఈ ఆపరేషన్ చాలా ఎక్కువ సమయం తీసుకుంటుంది.. బాగా వయసు పైబడిన వారిలో ఇది చేయలేం.. యువకులు బైపాస్ సర్జరీకి వస్తే దీనిని ఒక మంచి ఆప్షన్ గా పెద్దపెద్ద ఆసుపత్రులలో పరిగణిస్తారు... ఇది చాలా ఖరీదైన ఆపరేషన్. మా దగ్గరకు ఒక 50 సంవత్సరాల రవి అనే యువకుడు 120ఐఉ ఒబేసిటీతో బాధపడుతూ మరియు గుండె రక్తనాళాలు బ్లాక్ అయి వచ్చాడు.. ఆటో డ్రైవర్ గా కర్నూలు లో పనిచేసుకుంటున్నాడు.. అతనికి తక్కువ వయసు ఉన్నందువల్ల అన్ని ధమనులతో బైపాస్ చేయడం జరిగింది. (లిమా రేడియల్ –వై) అని దీనిని వైద్య పరిభాషలో అంటారు.. ఈ ఆపరేషన్ ఎక్కువ సమయం తీసుకున్నా గానీ పేషెంట్ తొందరగా కోలుకున్నాడు.. దీని యొక్క అడ్వాంటేజ్ ఏమిటంటే ఎక్కువ రోజులు ఈ వెజెల్స్ బ్లాక్ కాకుండా ఉంటాయి..

## క్రీడల్లో క్రీడా స్ఫూర్తితో రాణించాలి : పాణ్యం మాజీ శాసనసభ్యులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి





కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 12 (శ్రీ చక్ర ) : క్రీడాకారులు వారు ఎంచుకున్న క్రీడల్లో క్రీడా స్ఫూర్తితో రాణించాలని పాణ్యం మాజీ శాసనసభ్యులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జోహరాపురం రోడ్డు క్రికెట్ మైదానంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి తండ్రి కాటసాని నరసింహా రెడ్డి జ్ఞాపకార్థం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జి.జె. సుకుమార్ ఆధ్వర్యంలో లైట్ టెన్నిస్ బాల్ క్రికెట్ సూపర్ 8 టోర్నమెంట్ – 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు ఆదిమూలపు సతీష్ ముఖ్యఅతిధులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లం మహేశ్వర రెడ్డి, 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, విజయ మోహన్ రెడ్డి, భీమశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యమే నమో నారాయణ అంటూ, వైద్యాన్ని వ్యాపారం చేసుకుంటున్న రేఖ నర్సింగ్ హోమ్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్,




ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 12 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని వైద్యాన్ని వ్యాపారంగా మారుస్తు, అమాయకులైన గర్భిణీ స్త్రీల దగ్గర నుండి భారీగా వేలకు, వేలు డబ్బులు వసూలు చేస్తున్న రేఖా నర్సింగ్ హోం హాస్పిటల్ పై చర్యలు తీసుకొని వెంటనే హాస్పిటల్ ను సీజ్ చేయాలనీ జిల్లా వైద్యాధికారులను కోరుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఇదే అదనుగా చేసుకుని గ్రామాల్లో వైద్యాన్ని నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు, ఆశా వర్కర్లకు భారీగా కమిషన్లు ఆశ చూపి పేద, మధ్య తరగతి ప్రజలను గర్భిణీ స్త్రీలను అడ్డం పెట్టుకొని భారీగా డబ్బులు దోచుకుంటున్నా రేఖ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ పై వెంటనే చర్యలు తీసుకుని హాస్పిటల్ ను సీజ్ చేయాలని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రేఖ నర్సింగ్ హోమ్ లో గర్భిణీ స్త్రీలకు రోగులకు హాస్పిటల్లో సరైన మౌలిక వసతులు కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. రేఖ నర్సింగ్ హోం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు. రేఖ ప్రైవేటు నర్సింగ్ హోమ్ లో జరుగుతున్న వైద్యుల తప్పిదాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యశాఖ అధికారులు ఘోరంగావిఫలమవుతున్నారని పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య సంఘాల ఆధ్వర్యంలో రేఖా హాస్పిటల్ కు వ్యతిరేకంగా ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు.

## జే ఈ ఈ మెయిన్స్ విజేతలను సన్మానించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో చిన్నటేకూర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమి విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో ఏ. నవీన్ 97.84% సాధించి రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో నిలిచారు .అంతేగాక బి. నవదీప్ 94.3 , కార్తీక్ రెడ్డి 93.95, వై వై రాజు 93.84, బి మధుసూదన్ 90.15% అందరు విద్యార్థులు మంచి పర్సంటేజ్ సాధించారు. విద్యార్థులు టాప్ మార్కుసాధించిన విద్యార్థులను మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ తన కార్యక్రమలో బుధవారం సన్మానించి అభినందించారు అకాడమీకి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలియజేశారు . గ్రామీణ బీద విద్యార్థులు ఇంత మంచి ర్యాంకులు సాధించుట పట్ల అధ్యాపకుల కృషిని తల్లిదండ్రులను డైరెక్టర్ ఉమామహేశ్వరప్పను అభినందించారు . మౌర్య ఇన్ లో విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సహాయ సహకారాలు మునుముందు మీ చదువులో సహకరిస్తారని విద్యార్థులకు తెలియజేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## స్తంభించిన హాట్‌స్టార్.. ఫ్యాన్స్ అసహనం!

ఇంగ్లండ్ వర్సెస్ మూడు వన్డే సందర్భంగా ప్రముఖ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ సేవలు స్థంభించాయి. ఈ సిరీస్‌కు అధికారిక ఓటీటీ బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహారిస్తున్న హాట్‌స్టార్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. భారత్ వర్సెస్ ఇంగ్లండ్ వన్డే సిరీస్‌ను హాట్‌స్టార్ మొత్తం 8 భాషాల్లో కామెంట్రీ అందిస్తూ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. అయితే మూడో వన్డే సందర్భంగా సాంకేతిక లోపం కారణంగా హిందీ కామెంట్రీలో మాత్రమే మ్యాచ్ ప్రసారం జరిగింది. లాంగ్వేజ్ మార్చుకునే అవకాశం లేకుండా పోయింది.మ్యాచ్ ఆరంభంలోనైతే ప్రత్యక్ష ప్రసారమే ఆగిపోయింది. దాంతో ప్రేక్షకులు



టాస్‌ను చూడలేకపోయారు. ఆ తర్వాత కాసేపటికి హిందీ కామెంట్రీలో మ్యాచ్ ప్రసారం జరిగింది. 20 ఓవర్ల వరకు కూడా ఈ సమస్య పరిష్కారం లభించలేదు. ఆ తర్వాత హాట్ స్టార్ సాంకేతిక సమస్యను పరిష్కరించి 8 భాషాల కామెంట్రీతో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసింది.హాట్ స్టార్ స్థంభించడంతో అభిమానులు చికాకుకు గురయ్యారు. సోషల్ మీడియా వేదికగా హాట్ స్టార్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హాట్ స్టార్ సర్వర్ డౌన్ అయ్యిందా?'అంటూ ప్రశ్నించారు. డబ్బులు కట్టి సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న తర్వాత కూడా ఈ సమస్య ఏంటని మండిపడ్డారు. కనీసం ఇంగ్లీష్ కామెంట్రీనైనా డిఫల్ట్ లాంగ్వేజ్‌గా పెట్టండని రిక్వెస్ట్ చేశారు.మీ చెత్త సర్వీస్ కారణంగా విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చూడలేకపోయామని అసహన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హాట్ స్టార్ సాంకేతిక సమస్యకు సంబంధించిన స్క్రీన్ షాట్స్ ఎక్స్‌వేదికగా వైరల్ అయ్యాయి. హాట్‌స్టార్ యాష్ ట్యాగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. దాదాపు 1624 మంది హాట్‌స్టార్ సమస్యను తెలియజేస్తూ ట్వీట్స్ చేశారు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిలకడగా ఆడుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ(1) వికెట్ ఆదిలోనే కోల్పోయినా.. శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52) రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. హాఫ్ సెంచరీ పూర్తయిన వెంటనే కోహ్లీ ఔటవ్వగా.. శ్రేయస్ అయ్యర్‌తో కలిసి గిల్ శతకం పూర్తి చేసుకున్నాడు.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ.. సచిన్ ఆల్‌టైమ్ రికార్డ్ బద్దలు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్‌పై 4వేల పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్‌ను కోహ్లీ అధిగమించాడు. ఇంగ్లండ్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలో కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఇంగ్లండ్‌పై విరాట్ కోహ్లీ మూడు ఫార్మాట్లలో కలిపి 4000 ప్లస్ రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 3990 రన్స్ చేశాడు.సౌతాఫ్రికా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా దేశాలపై అంతర్జాతీయ క్రికెట్‌లో మూడువేలకు పైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా కోహ్లీ నిలిచాడు. ఆస్ట్రేలియాపై 5000 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఇంగ్లండ్‌పై 4000 ప్లస్ రన్స్, సౌతాఫ్రికాపై 3000 ప్లస్ రన్స్ నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు దేశాలపై 4000 ప్లస్ రన్స్ చేసిన బ్యాటర్‌గా కోహ్లీ రికీ పాంటింగ్ రికార్డ్‌ను సమం చేశాడు.ఎవరండీ ఈ లక్కీ గర్ల్?.. ఎయిర్ పోర్టులో మహిళకు హగ్ ఇచ్చిన కోహ్లీ"ఎవరండీ ఈ లక్కీ గర్ల్?.. ఎయిర్ పోర్టులో మహిళకు హగ్ ఇచ్చిన కోహ్లీ"కోహ్లీ, పాంటింగ్ చెరో మూడు దేశాలపై 4000 ప్లస్ రన్స్ చేయగా.. సచిన్ రెండు దేశాలపై ఈ ఫీట్ సాధించాడు. ఆసియా గడ్డపై మూడు ఫార్మాట్లలో కలిపి అత్యంత వేగంగా 16 వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గానూ కోహ్లీ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో సచిన్ రికార్డ్‌ను కోహ్లీ అధిగమించాడు. సచిన్ 353 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధిస్తే.. కోహ్లీ 340 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిలకడగా ఆడుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ(1) వికెట్ ఆదిలోనే కోల్పోయినా.. కోహ్లీ, శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడుతున్నారు. 51 బంతుల్లో గిల్, 50 బంతుల్లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. 18 ఓవర్లు ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 120 పరుగులు చేసింది.

## ఆయనను కలిస్తే నాటు నాటు స్టెప్ వేయాల్సిందే: మహమ్మద్ కైఫ్

టాలీవుడ్ స్టార్ హీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కలిసారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కైఫ్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ పోస్ట్‌లో రామ్ చరణ్‌పై మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించారు. గ్లోబల్ స్టార్ అయినా కూడా ఒదిగి ఉండటం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో రామ్‌చరణ్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిన విషయం తెలిసిందే. ఆయన నటన, డ్యాన్స్‌లకు వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకులు ఫిదా అయ్యారు.ఈ సినిమాతో రామ్ చరణ్‌కు సాధారణ వ్యక్తులతో పాటు సెలెబ్రెటీలు కూడా అభిమానులుగా మారిపోయారు. తాజాగా ముంబై వేదికగా జరుగుతున్న ఐఎస్‌పీఎల్ టీ10 టోర్నీలో రామ్ చరణ్‌కు చెందిన ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ కూడా బరిలో నిలిచింది. ఈ టోర్నీలో తమ జట్టుకు అండగా నిలిచేందుకు రామ్ చరణ్ మ్యాచ్‌లకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌ను మహమ్మద్ కైఫ్ కలిసాడు. కాసేపు సరదాగా మాట్లాడాడు. ఈ సందర్భంగా దిగిన ఫొటోను కైఫ్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.బుమ్రా ఔట్.. సిరాజ్ ఇన్! ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే భారత ఫైనల్ టీమ్ ఇదే!"బుమ్రా ఔట్.. సిరాజ్ ఇన్! ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే భారత ఫైనల్ టీమ్ ఇదే!"'ఆయనను కలిస్తే మనం కూడా నాటు నాటు స్టెప్పు వేయాలనిపిస్తోంది. గ్లోబర్ స్టార్ అయినా కూడా ఒదిగి ఉండటం ఆయన ప్రత్యేకత. ఆయన మనందరినీ గర్వపడేలా చేశారు. ఆయనకు మరిన్ని హిట్స్ రావాలని కోరుకుంటున్నా.'అని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది.ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా విజయం సాధించాలంటే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మెరుగైన ప్రదర్శన చేయాలని కైఫ్ అన్నాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ త్రివర్ణ పతకాన్ని పట్టుకొని ఉన్న ఫొటో ఇంకా నా మదిలో అలానే ఉంది. వన్డే ప్రపంచకప్ ఫైనల్ తర్వాత కృతనిశ్చయంగా ఉన్నారు. టీ20 ప్రపంచకప్ గెలిచారు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవాలనుకుంటున్నారు. ఒకరు 37 ఏళ్ల వయసులో ఉంటే మరొకరికి 36 ఏళ్లు. ఈ ఇద్దరూ ఎక్కువ కాలం ఆడలేరు. కాబట్టి వారిని ఆశీర్వదించండి. రోహిత్ శర్మ ఘనమైన ఆరంభం ఇస్తే.. చివరి వరకు ఆడి కోహ్లీ ఇన్నింగ్స్‌ను నిర్మిస్తాడు. ఈ ఇద్దరు ఆడితేనే టీమిండియా విజేతగా నిలుస్తోంది.'అని కైఫ్ ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.



## తొలి 50 ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు.. గిల్ ఖతాలో అరుదైన రికార్డు



భారత ఓపెనింగ్ బ్యాటర్ శుభ్‌మాన్ గిల్ మరో అరుదైన రికార్డు ను తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే మ్యాచ్‌లలో తొలి 50 ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. ఇవాళ ఇంగ్లండ్ తో జరిగిన వన్డేతో కలిపి మొత్తం 50 వన్డే ఇన్సింగ్స్ ఆడిన శుభ్‌మాన్ గిల్.. 2,587 పరుగులు చేశాడు. ఇంతవరకు ఏ బ్యాటర్ కూడా తొలి 50 ఇన్నింగ్స్‌లో ఇన్ని పరుగులు చేయలేదు. గిల్ తర్వాత స్థానాల్లో హషీమ్ ఆమ్లా (ఊజీబష్త్రతిఎ ంఎశ్రీజీ) (2,486 పరుగులు), ఇమామ్ ఉల్ హక్ (2,386 పరుగులు), ఫఖర్ జమాన్ (2,262 పరుగులు), శాయ్ హోప్ (2,247 పరుగులు) ఉన్నారు.కాగా ఇవాళ ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో గిల్ (112;102 బంతుల్లో, 14 ఫోర్‌లు, 3 సిక్సులు) అద్భుత ప్రదర్శన చేశాడు. 34వ ఓవర్ మూడో బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇవాళ నామమాత్రపు మూడో వన్డే జరుగుతోంది. ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో భారత్ విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది.


## ఇంగ్లండ్‌తో మూడో వన్డే.. శుభ్‌మాన్ గిల్ సెంచరీ.. భారీ స్కోర్ దిశగా భారత్




ఇంగ్లండ్ తో మూడో వన్డే లో కూడా భారత్ తన సత్తా చాటుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జోస్ బట్లర్ భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. రెండో ఓవర్ తొలి బంతికే ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ హిట్‌మాన్ రోహిత్ శర్మ ను పెవిలియన్‌కు పంపాడు. దాంతో భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతరం రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు జతచేరాడు. గిల్ నిలకడగా ఆడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు.ఈ క్రమంలో 32వ ఓవర్ రెండో బంతిని బౌండరీకి తరలించడం ద్వారా గిల్ వన్డేల్లో తన ఏడో సెంచరీ నమోదు చేశాడు. ప్రస్తుతం 34 ఓవర్ల ఆట ముగిసేసరికి గిల్ 101 బంతుల్లో 112 పరగులతో క్రీజులో ఉన్నాడు. తన ఇన్నింగ్స్‌లో గిల్ మొత్తం 13 బౌండరీలు, 3 సిక్సులు బాదాడు. మరోవైపు విరాట్ కోహ్లీ కూడా నిలకడగా ఆడుతూ గిల్‌కు సహకారం అందించాడు. 55 బంతుల్లో 52 పరుగులు చేసిన గిల్ 19వ ఓవర్ ఆఖరి బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ కూడా గిల్‌కు సహకారం అందిస్తున్నాడు. ప్రస్తుతం అయ్యర్ 47 బంతుల్లో 51 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్ తలో వికెట్ తీశారు. 34 ఓవర్ల ఆట ముగిసే సమయానికి భారత్ స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులుగా ఉంది. ఇదే జోరు కొనసాగితే భారత్ భారీ స్కోర్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ.. భారత్ గెలవాలంటే అతను రాణించాలి: సునీల్ గవాస్కర్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలవాలంటే కెప్టెన్ రోహిత్ శర్మ రాణించడం కీలకమని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ ఫామ్‌లో ఉంటేనే కెప్టెన్‌గా ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన నిర్ణయాలు తీసుకుంటాడని చెప్పాడు. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో రోహిత్ శర్మ విధ్వంసకర శతకం సాధించగా.. మూడో వన్డేలో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడంపై సంతోషం వ్యక్తం చేసిన సునీల్ గవాస్కర్.. అతను అత్యంత అరుదైన బ్యాటర్ అని ఓ జాతీయ దినపత్రికకు రాసిన కాలమ్‌లో పేర్కొన్నాడు.'వన్డే ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అత్యంత విధ్వంసకర ఓపెనింగ్ బ్యాటర్. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలవాలంటే రోహిత్ ఫామ్‌లో ఉండటం అత్యంత కీలకం. ఈ ఫార్మాట్‌లో మూడు డబుల్ సెంచరీలు బాదిన మరో బ్యాటర్ లేడు. రోహిత్ శర్మనే ఈ అత్యంత అరుదైన రికార్డ్ అందుకున్నాడు. కెప్టెన్‌గా ఒత్తిడిలోనూ సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అతను ఫామ్‌లో ఉండటం కీలకం.విరాట్ కోహ్లీ బిగ్ మ్యాచ్ ప్లేయర్. దేశం తరఫున పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీ అందించాలనే విషయం కంటే ఏది అతనికి ప్రేరణగా నిలవదు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజయానంతరం విరాట్ కోహ్లీ గంగ్నమ్ డ్యాన్స్‌తో సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ సారి అతను భారత విజయంలో భాగమైతే.. అతని నుంచి మేం మరో ప్రత్యేకమైన సెలెబ్రేషన్‌ను చూడవచ్చు.'అని గవాస్కర్ పేర్కొన్నాడు.



# డయాబెటిస్‌ను మట్టుబెట్టే యోగాసనాలు.. ఇలా చేస్తే మీకు ఆరోగ్యం పదిలం!




యోగా అనేది ఒక ప్రాచీన భారతీయ వ్యాయామం, ఇది శారీరక, మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. యోగాలో వివిధ రకాల భంగిమలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం ఉంటాయి. యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీని వల్ల కండరాలను బలోపేతం చేయడంతో పాటు రక్త ప్రవాహాన్ని పెంచడంలో సహాయపడుతుంది. గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం , ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా ఈ తొమ్మిది యోగా భంగిమలు చేస్తూ దాని నుంచి ఉపశమనం పొందవచ్చు. తాడాసనం : తాడాసనం నిలబడే భంగిమలలో ఒకటి. దీనిని చేయడం వలన శరీరం నిటారుగా ఉండి, కాళ్ళు , చేతులు బలంగా అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది. వృక్షాసనం భంగిమ బ్యాలెన్స్ ను మెరుగుపరుస్తుంది , కాళ్ళను బలోపేతం చేస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. త్రికోణాసనం భంగిమ శరీరాన్ని సాగదీస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధో ముఖ శ్వానాసనం భంగిమ రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది . ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భుజంగాసనం భంగిమ వెన్నెముకను బలోపేతం చేస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ధనురాసనం : ధనురాసనం భంగిమ ప్యాంక్రియాస్‌ను ఉత్తేజపరుస్తుంది , ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. హలాసనం భంగిమ థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది . జీవక్రియను మెరుగుపరుస్తుంది. విపరీత కరణి భంగిమ రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది , ఒత్తిడిని తగ్గిస్తుంది. శవాసనం భంగిమ శరీరాన్ని, మనస్సును విశ్రాంతింపజేస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. వీహెచ్ కు రేవంత్ కీలక పదవి - ఊహించని నిర్ణయం..!! ఈ యోగా భంగిమలు డయాబెటిస్‌ను నియంత్రించడానికి , ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారు యోగా చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. యోగా చేసే ముందు మరియు తరువాత మీ రక్తంలో చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోండి. యోగా గురువు పర్యవేక్షణలో యోగా చేయడం మంచిది. మీకు నొప్పిగా అనిపిస్తే, వెంటనే యోగా చేయడం ఆపండి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, యోగా చేయడం ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి.

# అసిడిటీతో అల్లాడిపోతున్నారా.. ఇదిగో సత్వరం తగ్గించే హోం రెమెడీస్!

అసిడిటీ అనేది చాలా మందికి సాధారణ సమస్యగా మారిపోయింది. గ్యాస్ట్రిక్ గ్రంథులు ఎక్కువ మోతాదులో ఆమ్లాన్ని ఉత్పత్తి చేయడం వల్ల ఏర్పడుతుంది. సాధారణంగా, ఆమ్లం జీర్ణక్రియకు అవసరమయ్యే సహజ రసాయనం అయినప్పటికీ, ఇది అధిక మోతాదులో ఉత్పత్తి అయితే పేగు గోడలపై ప్రభావం చూపించి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల కడుపులో మంట, నొప్పి, పుల్లటి తేన్పులు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అధికమైన అసిడిటీ ఉంటే తలనొప్పి, వాంతులు కూడా రావచ్చు. అయితే, కొన్ని సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలతో అసిడిటీని తగ్గించుకోవచ్చు. అసిడిటీని కలిగించే ప్రధాన కారణాలు: వేళకు ఆహారం తీసుకోకపోవడం, ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం. కార్బొనేటెడ్ డ్రింక్స్ (సోడాలు, కోక్) ఎక్కువగా తాగడం. ఆల్కహాల్, ధూమపానం అలవాటు అసిడిటీని కలిగిస్తాయి. రోజువారి జీవనశైలిలో మార్పులు రావడం కూడా కడుపులో మంట, అసిటిడీ సమస్యలకు కారణమవుతుంది. ఒత్తిడి, టెన్షన్ ఎక్కువగా ఉండటం, తగినంతగా నీరు తాగకపోవడం, నిద్రలేమి, సరిగ్గా నడక, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలు సమస్యలను పెంచుతాయి. ఎక్కువగా కాఫీ, టీ తీసుకోవడం, ఎక్కువ సమయం ఖాళీ కడుపుతో ఉండడం, కొంతమందికి గ్యాస్ట్రిక్ సమస్యలకు జన్యుపరమైన కారణాలు కూడా ఉంటాయి. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వేళకు ఆహారం తీసుకోవాలి. ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అధిక బరువు కూడా అసిడిటీకి కారణం కావచ్చు. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం ముఖ్యం. ధూమపానం , మద్యపానం అసిడిటీని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి. ఇంటి చిట్కాలు: సోంపు గింజలను నమలడం వల్ల అసిడిటీ తగ్గుతుంది. పుదీనా ఆకులు జీర్ణక్రియకు సహాయపడతాయి. అసిడిటీని తగ్గిస్తాయి. పుదీనా ఆకులను నీటిలో మరిగించి ఆ నీటిని తాగవచ్చు. అల్లం జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది అసిడిటీని కూడా తగ్గిస్తుంది. అల్లం ముక్కను నమలవచ్చు లేదా అల్లం టీ తాగవచ్చు. తులసి ఆకులు అసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. తులసి ఆకులను నమలవచ్చు లేదా తులసి టీ తాగవచ్చు. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. భోజనం తర్వాత పెరుగు తినడం మంచిది. చల్లటి పాలు తాగడం వల్ల అసిడిటీ తగ్గుతుంది. ఖనీలివతీవట ఃఎ నిమ్మరసం-తేనె: నిమ్మరసం అసిడిటీని పెంచుతుందని చాలామంది అనుకుంటారు, కానీ ఇది నిజం కాదు. నిమ్మరసం జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. ఒక గ్లాసు నీటిలో నిమ్మరసం పిండి వేసుకుని తాగవచ్చు. కొబ్బరి నీరు అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో పొటాషియం ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. ఓట్స్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. తేనె అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా తేనెను గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో కలిపి తాగవచ్చు. ఖీవఞనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" ఈ వంటింటి చిట్కాలు సాధారణంగా అసిడిటీని తగ్గించడానికి సహాయపడతాయి. మీకు తరచుగా అసిడిటీ వస్తుంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది. కొన్ని సందర్భాలలో, అసిడిటీకి కారణం ఇతర ఆరోగ్య సమస్యలు కావచ్చు. కాబట్టి వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.



# పాలమీగడ లాంటి అందం మీ సొంతం కావాలంటే ఇదిగో చిట్కా!


పాలమీగడ చర్మ సౌందర్యానికి చాలా మంచిది. ఇది సహజమైన మాయిశ్చరైజర్, ఇది చర్మాన్ని మృదువుగా మరియు తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి ,చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. పాలమీగడ ఫేస్ మాస్క్: పాలమీగడను వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. దీనిని నేరుగా చర్మంపై రాయవచ్చు లేదా ఇతర పదార్థాలతో కలిపి ఫేస్ మాస్క్‌గా ఉపయోగించవచ్చు. పాలమీగడ - తేనె కలిపిన ఫేస్ మాస్క్ చర్మాన్ని తేమగా ఉంచడానికి , ప్రకాశవంతం చేయడానికి సహాయపడుతుంది. పసుపు - పాలమీగడ తో చేసిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడానికి , చర్మాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడ- శనగపిండి తో చేసిన ఫేస్ మాస్క్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, మచ్చలను తగ్గించడానికి సహాయపడుతుంది. విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే యవ్వనంగా కనిపించేలా: పాలమీగడను ఉపయోగించే ముందు, మీ చర్మంపై చిన్న ప్రదేశంలో పరీక్షించడం మంచిది. మీకు ఎలాంటి అలెర్జీలు లేవని నిర్ధారించుకున్న తర్వాత, మీరు దానిని మీ ముఖానికి , మెడకు రాయవచ్చు. పాలమీగడను మీ చర్మంపై 15-20 నిమిషాల పాటు ఉంచండి, ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయండి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మొటిమలను నివారిస్తుంది. చర్మంపై మచ్చలను తగ్గిస్తుంది. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. అయితే పాలమీగడను ఉపయోగించేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా పాలమీగడను తాజాగా ఉపయోగించండి. పాలమీగడను మీ చర్మంపై ఎక్కువసేపు ఉంచవద్దు. పాలమీగడను ఉపయోగించిన తర్వాత మీ చర్మాన్ని తేమగా ఉంచండి. దీనిని ఉపయోగించే ముందు ముఖ్యంగా మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తగినంత నిద్ర పొందండి. మీరు పాలమీగడను ఉపయోగించడం గురించి మరింత సమాచారం తెలుసుకోవాలనుకుంటే చర్మ నిపుణుడిని సంప్రదించవచ్చు.



# ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. ఇలా ట్రై చేస్తేనే!

ధనియాలు సాధారణంగా మనందరికీ తెలిసిన ఒక సుగంధ ద్రవ్యం. వీటిని కూరల్లో వేస్తే మంచి రుచి వస్తుంది. అయితే ధనియాలలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. వీటిల్లో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ పుష్కలం. ధనియాలను ఆహారంలోనే కాదు.. వాటిని నీటిలో నానబెట్టి ఆ నీరును తాగుతారు. ధనియాల నీరు తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ఆయుర్వేదంలో ప్రాచీన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ధనియాలో ఉండే ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిని ప్రత్యేకంగా తెల్లవారుజామున తాగడం వల్ల శరీరానికి మరిన్ని లాభాలు పొందవచ్చు. జీర్ణక్రియకు సహాయపడుతుంది: ధనియాల నీరు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపులో మంటను తగ్గిస్తుంది . అజీర్ణాన్ని నివారిస్తుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శని పీడ వదిలినట్టే, ఇక ఈ రాశుల వారికి పట్టిందల్లా బంగారమే..! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ధనియాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ధనియాల నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనం తరచుగా అనారోగ్యానికి గురికాకుండా ఉంటాము. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ధనియాల నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. ధనియాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి, దీని వలన రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. గుండెకు మంచిది: ధనియాల నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ధనియాలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మానికి మంచిది: ధనియాల నీరు చర్మానికి కూడా చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. మొటిమలను నివారిస్తుంది. ధనియాలలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: ధనియాల నీరు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది . కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము. అంతే కాకుండా ధనియాల నీరు కంటికి కూడా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది జుట్టుకు కూడా మంచిది. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది."నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!" ధనియాల నీరు ఎలా తయారు చేయాలి: ధనియాల నీరు తయారు చేయడం చాలా సులభం. మీరు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా ధనియాల పొడిని కలపాలి. మీరు కావాలనుకుంటే కొంచెం తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ధనియాల నీరు ఆరోగ్యానికి చాలా మంచిది, కానీ మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ధనియాల నీరు తాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.






# 'తల' మూవీ బిగ్గెస్ట్ హిట్ అవుతుంది

## ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మూవీపై ప్రశంసలు కురిపించిన గెస్ట్ లు



దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాణంలో అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా'తల'. అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ,ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. ఈ నెల 14న విడుదల కాబోతోన్న తల మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన.. దర్శకుడు వివిఎన్ ఆదిత్య మాట్లాడుతూ.. "పాత తరంలో తల తాకట్టుపెట్టైనా పిల్లలన ప్రయోజనకులను చేయాలంటారు. అమ్మ రాజశేఖర్ మాస్టర్ తల పెట్టి కొడుకును మంచి హీరోను చేశాడు. టైటిల్ తల అన్నప్పుడు తమిళ్ లో తల అంటే వేరే అర్థం కదా అంటే కాదు తెలుగులో తల అనే అర్థం అన్నారు. గ్లింప్స్ బావున్నాయి. రాగిన్ రాజ్ బాగా ఆకట్టుకున్నాడు. మంచి ఫ్యూచర్ ఉందని అర్థం అవుతుంది. తెలిసిన ఆర్టిస్ట్ లున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజగారు పాటలు ఎక్స్ లెంట్ గా చేశారు. ఈ 14న విడుదల కాబోతోన్న ఈ మూవీ సూపర్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నా.." అన్నారు.నటుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. " తల సినిమా ఫిబ్రవరి 14న థియేటర్స్ లో విడుదలవుతోంది. ఈ చిత్రాన్ని పెద్ద హిట్ చేసి మీ అందరూ మా అమ్మ రాజశేఖర్ ఫ్యామిలీకి, అమ్మ రాగిన్ కు మంచి గిఫ్ట్ ఇవ్వాలని, రాగిన్ కల నిజం కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తల సినిమా తర్వాత అమ్మ రాజశేఖర్ గారు మీరు తలెత్తుకుని తిరగాలని కోరుకుంటున్నాను. అమ్మా నాన్నను ఎలా మర్చిపోరో.. తెలుగు ప్రేక్షకులు రాజశేఖర్ గారిని అలా మర్చిపోరు. మీరెప్పుడూ మా ఫ్యామిలీస్ తో ఉంటారు. ఎన్నో షోస్ లో మీ జడ్జిమెంట్ ద్వారా, బిగ్ బాస్ ద్వారా అందరికీ గుర్తుంటారు.నేనూ మా అబ్బాయిని హీరోగా పరిచయం చేశాను. ఈ సినిమా మా అబ్బాయి సినిమా కంటే పెద్ద విజయం సాధించి మీరు ముందంజలో ఉ ండాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్.. "అన్నారు.నటుడు రోహిత్ మాట్లాడుతూ.." ఈ 14న సినిమా విడుదలవుతోంది. మీరంతా థియేటర్స్ కు వచ్చి సినిమా చూడాలి. ఈ మూవీలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది.ఎస్తేర్ గారితో కాంబినేషన్ అద్భుతంగా ఉంటుంది.హీరోయిన్ బెంగాలీ అయినా తెలుగులో డైలాగ్స్ చెప్పింది బాగా నటించింది. హీరో రాగిన్ ను చూస్తే నా పాత జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. సినిమా బావుంది కాబట్టి మీరు రాగిన్ ను ఖచ్చితంగా ఆదరిస్తారు.." అన్నాడు. నటి విజి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. " అమ్మ రాజశేఖర్ తో నాకు అస్సలు పరిచయమే లేదు. ఓ సారి ఫోన్ చేసి ఈ పాత్ర గురించి చెప్పారు. నాకు క్యారెక్టర్ నచ్చితేనే చేస్తాను. నా కొడుకు కోసం నేను చేసిన సినిమా ఇది అన్నప్పుడు నేను ఓకే చెప్పాను. ఇంతమంది ఉండగా నన్ను సెలెక్ట్ చేసినందుకు థ్యాంక్స చెబుతున్నాను. హీరో రాగిన్ ఈ సినిమాకు బిగ్ ఎసెట్. రాగిన్ ను నేను ట్రిపుల్ ఆర్ అని చెబుతాను. ఫస్ట్ పిక్చర్ అయినా బాగా నటించాడు. మీరంతా ఈ సినిమాను థియేటర్స్ లో చూసి పెద్ద హిట్ అందిస్తారని కోరుకుంటున్నాను.." అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ.. "2013 నుంచి అమ్మ రాజశేఖర్ తో మంచి రిలేషన్ ఉంది.అతను కథలను కొత్తగా చెబుతాడు. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే హీరోలో రవితేజ కనిపిస్తున్నాడు. ఈ మూవీతో రాగిన్ రూపంలో మరో కొత్త ఆణిముత్యం దొరుకుతాడు అని చెబుతున్నాను. రాజశేఖర్ కష్టం, శ్రీనివాస్ గారి నమ్మకం నిజమై ఈ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటూ టీమ్ కు అభినందనలు" అని చెప్పారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం.. తల మూవీతో మునుపటి అమ్మ రాజశేఖర్ ను చూస్తారు. ఈ కథ నాకు చాలా బాగా నచ్చింది. అతను చెప్పినదానికంటే ఇంకా బెటర్ గా తీశారు. తన కొడుకును హీరోగా నిలబెట్టాలన్న కసి కనిపించింది. రాగిన్ రాజ్ చాలా అనుభవం ఉన్న నటుడులా కనిపించాడు. తప్పకుండా పెద్ద హీరో అవుతాడు. ఇవాళ నాకోసం వచ్చిన మిత్రులందరికీ థ్యాంక్స్ చెబుతున్నాను. ఈ 14న రిలీజ్ అవుతున్న తల అన్ని రకాల ఎమోషన్స్ తో మీ అందరినీ ఖచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుంది.." అన్నారు.నటి ఎస్తేర్ మాట్లాడుతూ " ఈ కథ చాలా బావుంది. రాగిన్ రాజ్ కు మంచి డెబ్యూ అవుతుంది. అమ్మ రాజశేఖర్ గారు ఇతరుల ఫేమ్ ను వాడుకోవాలనుకోలేదు. అందరికీ గుర్తింపు వచ్చే పాత్రలే రాసుకున్నారు. ఎవరికి తగ్గ పాత్రవారికి ఇచ్చాడు. అందరూ హైలెట్ అయ్యేలా చేశారు. ఇది ఇండస్ట్రీలో రేర్ గా కనిపించే లక్షణం. నా పాత్ర నాకే ఛాలెంజింగ్ గా ఉంది. రోహిత్ గారితో వర్క్ చేయడం బావుంది.తల నాకు మంచి జాబ్ శాటిస్ఫాక్షన్ ఇచ్చిన సినిమా. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను.." అన్నారు. తల హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ.. "తల కథ మా నాన్న నాకు రెండేళ్ల క్రితం చెప్పారు. ఆ కథ నుంచి మీ ముందు కొత్త యాక్టర్ గా పరిచయం అవుతున్నాను. నాకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి.ఈ సినిమా కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. 14న ఈ చిత్రాన్ని అందరూ చూడండి. ఈ మూవీకి మా నాన్న స్ట్రాంగ్ పిల్లర్ గా ఉన్నారు. నేను కొత్తవాడిని అని అందరూ నాకు చాలా నేర్పించారు. యాక్షన్ సీక్వెన్స్ లలో చాలా దెబ్బలు తగిలాయి.ఈ కథ చూస్తే నా వయసు 18యేళ్లు. ఆ వయసు అబ్బాయి అమ్మ సెంటిమెంట్ తో ఏ లెవల్ కు వెళతాడు అనేది మెయిన్ ప్లాట్. దీంతో పాటు యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలూ ఉన్నాయి. అందరూ ఈ చిత్రాన్ని చూస్తే అమ్మ రాజశేఖర్ ఈజ్ బ్యాక్ అంటారు.." అన్నాడు.దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ.. " మూడు నాలుగు నెలలుగా స్ట్రెస్ గా ఉన్నాను. అయినా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇది నాకు ఛాలెంజింగ్ మూవీ. లైఫ్ లో చాలా స్ట్రగుల్ చూశాను. ఆ టైమ్ లో అమ్మ రాజశేఖర్ కు ఏమైంది అన్ని ప్రశ్నించిన అందరికీ ఈ మూవీతో సమాధానం చెబుతాను. నాలాగే నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా ఆశీర్వదించాలి. హిట్ తరవాత అందరి గురించి మాట్లాడతాను. శ్రీనివాస్ గౌడ్ గారి చేసిన సపోర్ట్ లైఫ్ లాంగ్ మర్చిపోను. మీ లాంటి మంచి వారి కోసమైనా ఈ సినిమా హిట్ కావాలి. 14న విడుదలవుతోన్న తల చిత్రాన్ని మీరంతా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.." అన్నారు. దర్శకుడు: అమ్మ రాజశేఖర్నిర్మాత : శ్రీనివాస గౌడ్బ్యానర్: దీపా ఆర్ట్సనటీనటులు: అమ్మ రాగిన్ రాజ్, అంకిత నస్కర్, రోహిత్, ఎస్తేర్ నోరోన్హ, ముక్కు అవినాశ్, సత్యం రాజేశ్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ, శ్రవణ్రైటర్స్: అమ్మ రాజశేఖర్డీఓపీ: శ్యామ్ కె నాయుడుసాంగ్: థమన్ ఎస్ఎస్మ్యూజిక్ డైరెక్టర్: ధర్మ తేజ, అస్లాం కేఈబీజీఎం: అస్లాం కేఈడైలాగ్స్: అమ్మ రాజశేఖర్ అండ్ టీంఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాధ రాజశేఖర్ఆర్ట్ డైరెక్టర్: రామకృష్ణడ్యాన్స్ కొరియోగ్రాఫర్స్: అమ్మ రాజశేఖర్లిరిసిస్ట్స్: ధర్మతేజఎడిటర్ : శివ సామిపీఆర్వో: మధు వీఆర్డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం

# వర్మ 'శారీ' సైకో.. ట్రైలర్ చూశారా?

ఇటీవల సినిమాల్లో వైవిధ్యం కోసం ప్రయత్నించే దర్శకులు చాలా మంది ఉన్నప్పటికీ, రామ్ గోపాల్ వర్మ మాత్రం ఎప్పటికీ ట్రెండ్కి ముందుగా ఉంటాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆయన నుంచి వచ్చే ప్రతి సినిమా ఏదో ఒక కొత్త అంశాన్ని హైలెట్ చేస్తోంది. ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్కి చెందినదిగా రూపొందింది. , అది ఎలాంటి భయానక పరిణామాలకు దారితీస్తుందో చూపించే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. ఇక ట్రైలర్ విషయానికి వస్తే, శారీ ప్రధానంగా ఓ అమ్మాయి చీరలో కనిపించడాన్ని చూస్తున్న అబ్బాయి, ఆమెను వెంబడించడం, చివరకు ఆ క్రమంలో చోటు చేసుకునే భయంకర పరిణామాలను హైలెట్ చేస్తోంది.చరణ్ గురించి కైఫ్ ఇలాంటి కథని ఎంచుకోవడం రామ్ గోపాల్ వర్మ స్పెషాలిటీ. సోషల్ మీడియా కారణంగా యువత ఎలా ప్రభావితమవుతుందో చూపించే ప్రయత్నం చేశారు. ట్రైలర్ చూస్తే మొదట ఆరాధ్య దేవి పాత్ర మామూలుగానే కనిపించినా, ఆమె చుట్టూ అబ్బాయి తిరుగుతున్న తీరు కాస్త భయాన్ని రేకెత్తిస్తుంది. ట్రైలర్లో కథ ఎలా నడుస్తుందనే విషయాన్ని క్లియర్గా చూపించారు. ఫొటోగ్రాఫర్గా ఉన్న యువకుడు ఓ అమ్మాయిని చూసి ఆకర్షితుడవుతాడు. ఆమెను సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తాడు. అంతటితో ఆగకుండా ఆమె జీవితంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తాడు. అయితే ఆ తర్వాత ఏమి జరుగుతుందనేది అసలు ట్విస్ట్. వర్మ తరచూ రియలిస్టిక్ కథలతో వస్తుంటాడు కానీ, ఈసారి కథానాయిక పాత్రను న్యాచురల్గా మలచి మరింత ఆసక్తిని పెంచాడు. ఇకపోతే ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో ఆరాధ్య దేవి, సత్య యడు నటించారు. మరికొందరు కీలక నటులుగా సహిల్ సంపియాల్, అప్పాజీ అంబరీష్, కల్పలత కూడా ఉన్నారు. టెక్నికల్గా చూస్తే, ఈ సినిమాకి ఆనంద్ సంగీతం అందించగా, శబరి సినిమాటోగ్రఫీ చేశారు. ఎడిటింగ్ బాధ్యతలను గిరి కృష్ణ కమల్, పెరంపల్లి రాజేష్ నిర్వర్తించారు. సినిమాను రామ్ గోపాల్ వర్మ సమర్పించగా, రవి శంకర్ వర్మ నిర్మించారు. సినిమా నిర్మాణానికి సంబంధించి ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కథానాయికగా నటించిన ఆరాధ్య దేవిని రామ్ గోపాల్ వర్మ ఓ ఇన్స్టా రీల్ చూసి ఎంపిక చేశారని తెలుస్తోంది. కేరళకు చెందిన ఈ నటి, వర్మ సంస్థ అయిన ఖీఉఎ ఆఇఔ ద్వారా సెలెక్ట్ అయ్యారు. ట్రైలర్లో ఆమె పోషించిన పాత్రని చూస్తే, సినిమాలో ఆమె ప్రాధాన్యత ఏ స్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. ఈ సినిమా ఫిబ్రవరి 28న తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ అయితే ఖీఉఎ గత సినిమాలను గుర్తు చేస్తోంది. కాలంలో ఆయనకు సరైన విజయాలు లేవు. మరి ఆడియెన్స్ ను శారీ సినిమా ఎంతవరకు ఎట్రాక్ట్ చేస్తుందో చూడాలి.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**